**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ప్రసారార్థం :** **విజయవాడ,**

**తేది : 2 ఫిబ్రవరి, 2021.**

పిఆర్‌సిపై ఉద్యోగుల, ఉపాధ్యాయుల ఛలో విజయవాడ ర్యాలీని అడ్డుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సాగిస్తున్న నిర్బంధాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణం అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని సభకు అనుమతివ్వాలని డిమాండ్ చేసింది. వారి ఉద్యమానికి సంపూర్ణ మద్దతు, సంఘీభావం ప్రకటించింది. ఈ రోజు (బుధవారం) విజయవాడలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు అధ్యక్షతన హైబ్రీడ్ (ఆన్‌లైన్ + ఆఫ్‌లైన్) రూపంలో సమావేశం జరిగింది.

ఉద్యోగులపై నిర్బంధ చర్యలను ఆపాలని, 3వ తేదీ సభను శాంతియుతంగా జరుపుకోవడానికి అనుమతినివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రదర్శనలకు రాకుండా ఉద్యోగులను అడ్డుకోవడానికి పోలీసులు అడుగడుగునా అడ్డుపడుతున్నారు. ముందస్తు అరెస్టులు, బెదిరింపులకు పూనుకుంటున్నారు. అధికారుల ద్వారా ఒత్తిళ్ళు చేస్తున్నారు. ఈ నిర్బంధ చర్యలకు తక్షణం స్వస్తి చెప్పాలని కోరింది. చర్చలు విఫలం అవడం పట్ల సమావేశం విచారం వ్యక్తం చేసింది. ఉద్యోగుల న్యాయమైన కనీస డిమాండ్లను సైతం పరిష్కరించకుండా తిరస్కరించిన ప్రభుత్వ వైఖరే దీనికి కారణమని స్పష్టం చేసింది.

ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో పిఆర్‌సిపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలి. ఎన్నడూ లేనంత ఐక్యతతో, పట్టుదలతో వారు ఆందోళన సాగిస్తున్నారు. అనేక కొత్త తరగతులు వారి ఆందోళనలో కలుస్తున్నాయి. వాస్తవాలు గుర్తించడానికి బదులుగా ఉద్యోగులపై దాడి చేస్తూ వ్యతిరేక ప్రచారానికి పూనుకోవడం సమంజసం కాదు. ఇప్పటికైనా ఉద్యోగ సంఘాలతో చర్చించి సామరస్య పూర్వకంగా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సమావేశం కోరింది. 7వ తేదీ నుండి జరగనున్న సమ్మెను నివారించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కాబట్టి తక్షణం ఉద్యోగ సంఘాల న్యాయమైన కోర్కెలను పరిశీలించి అశ్‌తోష్‌మిశ్రా కమీషన్ నివేదిక ఆధారంగా చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ప్రస్తుత రాష్ట్రంలో పరిస్థితిపై రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పెట్టిన నివేదికను కమిటీ ఆమోదించింది. పోలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు సమావేశంలో పాల్గొని కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి ఎలా ద్రోహం చేసిందో, కార్పొరేట్లకు దేశాన్ని ఎలా కట్టబెడుతున్నదో సోదాహరణంగా వివరించారు.

**(జె.ప్రభాకర్)**
ఆఫీసు కార్యదర్శి